ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ ఓ మధురఘట్టం

శ్రీరామ ఉత్సవ సమితి సమావేశంలో కార్యకర్తల ఆనందం



రాజమహేంద్రవరం, జాతీయ వార్తా ప్రవంచం, నవంబర్ 04 : ఛత్రపతి శివాజీ విగ్రహం పెట్టాలని ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న కల నెరవేరినందుకు ఎంతో ఆనందంగా ఉందని పలువురు పేర్కొన్నారు. శివాజీ విగ్రహావిష్కరణ అనే మరపురాని మధుర ఘట్టంలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కల్గించిందని పేర్కొన్నారు. శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యాన అక్టోబరు 25న కంబాల చెర్వు సెంటర్ లో ఛత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరించిన నేపథ్యంలో ఇందులో పాల్గొన్న కార్యకర్తలతో సమితి షక్షాన ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాలులో సమావేశం నిర్వహించారు.శ్రీరామ ఉత్సవ సమితి అధ్యక్షుడు పతివాడ రామరాజు అధ్యక్షత మహిస్తూ, విగ్రహం ఎలా ఏర్పాటుచేయాలి, ఏ సైజులో ఉండాలి, దీనికి నిధి సేకరణ, ఆవిష్కరణ కార్యక్రమ నిర్వహణ గురించి యోజన చేసి అమలు చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేసారు. శివాజీ విగ్రహాన్ని చూడగానే ఓ స్ఫూర్తి కలుగుతుందన్నారు.కార్యదర్శి యడ్లపల్లి అయ్యప్ప స్వామి, ఆర్ ఎస్ ఎస్ విభాగ్ ప్రచారక్ సోము, శివ బండ్ల శంకర్, కర్రి శ్రీనివాస్, తాడోజు హరి, ప్రదీప్ చౌహన్, సత్య, బొమ్ముల రవిచంద్ర, నతీష్, నామాల శ్రీనివాస్, తదితరులు తమ ఆనందాన్ని పంచుకుంటూ, చారిత్రక రాజమహేం ద్రవరంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ గొప్ప ఘట్టమని పేర్కొన్నారు.

గుత్తుల మురళీధర్‌కు వైసిపి నాయకుల ఘన నివాళులు

గుత్తుల కోటేశ్వరిని ప్రజలు ఆశీర్వదించాలని "మార్గాని భరత్" విజ్ఞప్తి



రాజమహేంద్రవరం, జాతీయ వార్తా ప్రవంచం, నవంబర్ 04 : 50వ డివిజన్ మాజీ కార్పొరేటర్, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర నాయకుడు గుత్తుల మురళీధరరావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం స్థానిక సిటిఆర్ఐ పద్దనున్న సుబ్రహ్మణ్య నగర్‌లో ఉన్న ఆయన నివాసంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం మాజీ ఎంపీ, వైసిపి జాతీయ అధికార ప్రతినిధి, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మార్గాని భరత్ రామ్, బీసీ జేఏసీ ఉభయ రాష్ట్రాల చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, వైసిపి నాయకులు హాజరై. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ కార్పొరేటర్‌గా ఆయన అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. అటువంటి నాయకుడికి కోల్పోయి ఎడాది కాలం గడిచిపోవడం చాలా బాధాకరమన్నారు. వైసిపి తరపున డివ్యూటీ ఫ్లోర్ లీడర్‌గా, రాష్ట్ర కార్యదర్శిగా కూడా ఆయన పనిచేసి వైసిపి బలోపేతానికి నిరంతరం కృషిచేసారన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు వైసిపి ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. అన్ని వార్డులు ఒక లెక్క గుత్తుల మురళీధర్ వార్డు ఒక లెక్క అని గుత్తుల కోటేశ్వరిని స్థానిక ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. వారి సొంత ఇంటిని ఏ విధంగా చూసుకుంటారో అలాగే వార్డును కూడా చూసుకుంటున్నారని భరోసా ఇచ్చారు. గుత్తుల కోటేశ్వరి, కుమారుడు గుత్తుల హర్షకు వార్డు ప్రజలు అండగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కోడి ప్రవీణ్, మార్తి లక్ష్మీ, నంకిన భవానీప్రియ, పోలు విజయలక్ష్మి, దాసి వెంకట్రావు, మార్తి నాగేశ్వరరావు, ముప్పన ప్రభాకర్, కాటం రజనీకాంత్, మదీనా భాషా, కల్లి మురళి, నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి, పీతా రామకృష్ణ, రేగుళ్ల నాని, అనంత లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు పక్కాగా ఉండాలి

రూట్ ఆఫీసర్స్ సమావేశంలో కమిషనర్ రాహుల్ మీనా – పోలింగ్ కేంద్రాలకు రూట్ మ్యాప్‌లను సిద్ధం చేసుకోవాలి



రాజమహేంద్రవరం, జాతీయ వార్తా ప్రవంచం, నవంబర్ 04 : బ్యాలెట్ బాక్స్‌లను సురక్షితంగా స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచే వరకు బాధ్యతగా విధులు నిర్వహిం చాలని కమిషనర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. రానున్న ముని సిపల్ ఎన్నికల నేపథ్యంలో నగర పాలక సంస్థ కార్యాలయంలోనీ పీజీఆర్ఎస్ హాల్ నందు రూట్ ఆఫీసర్స్, ఎమినిటీ సెక్రటరీలతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక పరిధిలోని 72 వార్డులలో గల 494 పోలింగ్ స్టేషన్లలో 4,63,322 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు తాగునీరు, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్, లైటింగ్, టాయిలెట్స్ తదితర వసతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా బారికేడింగ్ పటిష్టంగా ఉండాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు వంద శాతం ఓటు హక్కును వినియోగించుకొనేలా పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు, వీల్ చైర్స్‌తో పాటుగా సహాయకులను అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్న విషయం ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలోవీడియో కవరేజ్, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్లకు బస్సులు నులువుగా వెళ్లేలా రహదారులు సౌకర్యంగా ఉన్నదీ లేనిదీ తనిఖీ చేసుకుని రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్లలో ప్రిసైడింగ్ ఆఫీసర్ (పి.ఓ.), అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఎ.పి.ఓ) రాత్రి సమయంలో ఉంటారు. వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని సదుపాయాలు పోలింగ్ స్టేషన్లలో ఏర్పాటు చేయించాలన్నారు. ఒకే భవనంలో రెండు లేదా అంతకన్నా ఎక్కువ పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లయితే.. ఓటర్లకు గందరగోళానికి గురికాకుండా సహాయార్థం ఒక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో కూడా మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ప్రణాళికాకాబద్ధంగా జరగాలన్నారు. ఎలక్షన్ మెటీరియల్ తీసుకున్న అనంతరం నిర్దేశించిన చెక్ లిస్టు ప్రకారం మెటీరియల్ తనిఖీ చేసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ పూరైన అనంతరం మరలా బ్యాలెట్ బాక్స్ లను, పోలింగ్ స్టాఫ్ ను నిర్దేశిత మ్యాప్ ప్రకారం తీసుకువచ్చి బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరచాలన్నారు. అలాగే సంబంధిత రూట్ లో ఉన్న ప్రతి పోలింగ్ స్టాఫ్ అందరు బస్సు ఎక్కిన తరువాత మాత్రమే బస్సులు బయలుదేరాలని ఆదేశించారు.రూట్ అధికారులు వారికి నిర్దేశించిన పోలింగ్ స్టేషన్లలోని ఆర్.ఓ ల సమన్వయంతో ఈ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సిటీ ప్లానర్ జీవీఎన్ఎన్ మూర్తి, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, రెవిన్యూ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాసరావు, మేనేజర్ అబ్దుల్ మలిక్, రూట్ ఆఫీసర్స్, ఎమినిటీ సెక్రటరీలు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే పవన్ ధ్యేయం : మన్నెం

తాను తగ్గించుకొని విద్వాంస ప్రభుత్వాన్ని అంతమొందించారు



కోరుకొండ, జాతీయ వార్తా ప్రవంచం, నవంబర్ 04 : రాష్ట్రాన్ని విధ్వంస పాలన నుంచి రక్షించడానికి జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణదల పవన్ కళ్యాణ్ తనను తాను తగ్గించుకొని తెలుగుదేశం భారతీయ జనతా పార్టీని ఏకధాటిపైకి తీసుకొచ్చిన ఘనత మా అధినేత పవన్ కళ్యాణ్ కి దక్కిందని జనసేన పార్టీ సీనియర్ నాయకులు మన్నెం శ్రీను అన్నారు. మంగళవారం గాడాల గ్రామంలో ఎన్డీఏ (జనసేన) అభ్యర్థి మడికి మహారాజు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఎన్డీఏ అభ్యర్థించ